Nov 10, 2012

సాక్షి
WWW.SAKSHI.COM

# బెంగళూరులో ఈజ్జి గ్రూపు ప్రాజెక్టులు

బెంగళూరు, న్యూస్‌లైన్ :

విదేశాల్లోనే కార్యకలాపాలకు పరిమితమైన ఈజ్జి గ్రూపు భారతీయ స్థిరాస్తి విపణిలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిషం సయ్యద్ తమిజ్ బ్రోచర్స్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. హెన్నూరు రోడ్డు పక్కన 25 విల్లాలు, వైట్‌ఫీల్డ్‌లో 48 అపార్ట్‌మెంట్ల ప్రాజెక్టులను శనివారం లాంఛనంగా ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే 40 శాతం బుక్ అయ్యాయన్నారు. ఈ ప్రాజెక్టులకు రూ.150 కోట్లు వ్యయమవుతుందన్నారు. ఇరు ప్రాపర్టీల ధరలను చదరపు అడుగుకు రూ.6-7 వేల మధ్య నిర్ణయించనున్నట్లు వెల్లడించారు. హాలీవుడ్ సెలబ్రిటీలకు మాత్రమే ఇళ్లను డిజైన్ చేసే ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ టోనీ అషై ఈ ప్రాజెక్టులను డిజైన్ చేశారని తెలిపారు. ఓ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులో టోనీ సహకారం అందించడం ఇదే తొలిసారని చెప్పారు. విల్లాల ప్రాజెక్టును 18 నెలలు, అపార్ట్‌మెంట్ల ప్రాజెక్టును 24 నెలల్లో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో ఈజీ గ్రూపు చైర్మన్ షబ్బీర్ సైఫుద్దీన్ ఈజ్జి, ఆర్థిక సలహాదారు అనిల్ భండారీలతో పాటు టోనీ కూడా పాల్గొన్నారు.




**ప్రాజెక్టు బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈజ్జి గ్రూపు ఆర్థిక సలహాదారు అనిల్ భండారీ, ఎండీ హిషం సయ్యద్ తమిజ్, ఆర్కిటెక్ట్ టోనీ అషై, చైర్మన్ షబ్బీర్ సైఫుద్దీన్ ఈజ్జి**